‘సీఎంఆర్’లో 25 వేల మెట్రిక్ టన్నులు గల్లంతు

బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు: డీఎస్‌వో

తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

కొణిజర్ల, సెప్టెంబర్ 25 : లాలాపురం సమీపంలోని సార్(ఎస్ఏఆర్) రైస్ మిల్లులో మంగళ, బుధవారం తనిఖీలు చేపట్టిన సివిల్ సప్లై టాస్క్‌ఫోర్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు 25 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వ్యత్యాసాన్ని గుర్తించారు. ఈ మేరకు సివిల్ సప్లై డీఎస్‌వో చందన్‌కుమార్, సివిల్ సప్లై డీఎం గంటా శ్రీలత బుధవారం వివరాలు వెల్లడించారు. 2022-23 రబీ, 2023-24 ఖరీఫ్ మొత్తానికి 3,50,622.65 క్వింటాళ్ల ధాన్యాన్ని ‘సార్’ మిల్లుకు అప్పగించగా.. 99,122.68 క్వింటాళ్ల ధాన్యాన్ని మాత్రమే మర ఆడించారని, అందులో కొంత బియ్యం రూపేణా గోదాముకు తరలించగా, మరికొంత ధాన్యం రూపేణా నిల్వ ఉంచినట్లు పేర్కొన్నారు. మొత్తంగా 2,51,499.97(25 వేల మెట్రిక్ టన్నుల పైచిలుకు) వ్యత్యాసాన్ని గుర్తించామని, ఇందుకు బాధ్యులైన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. దాడుల్లో అధికారులు కమల్‌బాషా, ఆర్.పుల్లయ్య, స్వామిదాస్, తహసీల్దార్ తఫజుల్ హుస్సేన్, సివిల్ సప్లై డీటీలు విజయ్‌బాబు, రామచంద్రరావు, మదన్ తదితరులు పాల్గొన్నారు. కాగా.. అధికారుల ఆదేశాల మేరకు

తహసీల్దార్‌కు వినతి

కొణిజర్ల, సెప్టెంబర్ 25 : వీఆర్ఏల కారుణ్య నియామకాల్లో తమ కుటుంబ సభ్యులకు ఉద్యోగం కేటాయించాలని కోరుతూ పలువురు వీఆర్ఏల కుటుంబ సభ్యులు తహసీల్దార్ తఫజ్జుల్ హుస్సేన్‌కు బుధవారం వినతిపత్రం అందించారు. విధి నిర్వహణలో భాగంగా అనారోగ్యానికి గురైతే ఆ బాధ్యతలను తాము నిర్వర్తించామని, దీనిని పరిగణనలోకి తీసుకుని ఉద్యోగం ఇవ్వాలని వినతిలో పేర్కొన్నారు.

జిల్లాస్థాయి క్రీడలకు గురుకుల విద్యార్థులు

కొణిజర్ల, సెప్టెంబర్ 25 : వైరా జోనల్ స్థాయిలో జరిగిన క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిని ఆర్‌సీవో జ్యోతిర్మయి, ప్రిన్సిపాల్ జాహీద, వ్యాయామ ఉపాధ్యాయుడు రవి తదితరులు అభినందించారు.

‘మహిళా సాధికారతకు

మహాసభలో మాట్లాడుతున్న బుగ్గవీటి సరళ

చట్టం తేవాలి’

కొణిజర్ల, సెప్టెంబర్ 25 : మహిళా సాధికారతకు కేంద్ర ప్రభుత్వం చట్టం తీసుకురావాలని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గవీటి సరళ అన్నారు. బుధవారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) మండల 8వ మహాసభ మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో తాళ్లపల్లి విజయ అధ్యక్ష తన జరిగింది. మహాసభలను ప్రారంభించిన అనంతరం సరళ మాట్లాడుతూ మహిళలపై నిత్యం అత్యాచారాలు, అఘాయిత్యాలు పెరుగుతున్నాయని, ప్రభుత్వాలు మారినా వీటికి పరిష్కారం చూపడం లేదన్నారు. సంఘం జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో హామీలు ఇచ్చి మహిళలను మోసం చేస్తున్నాయన్నారు. సభ ప్రారంభంలో సంఘం జెండాను సీనియర్ నాయకురాలు పద్మ తిలకం ఆవిష్కరించారు. అనంతరం అధ్యక్ష, కార్యదర్శులుగా బొలమాల సరోజిని, తాతా పద్మ, 13 మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు బండి పద్మ, మెరుగు రమణ పాల్గొన్నారు.

‘ఆటలూ ముఖ్యమే..’

కారేపల్లి, సెప్టెంబర్ 25 : విద్యార్థులకు చదువుతోపాటు ఆటలూ ముఖ్యమేనని ఎస్సై ఎన్.రాజారాం, ప్రముఖ వైద్యులు డాక్టర్ సామినేని రాఘవులు అన్నారు. ఉసిరికాయ లపల్లి ఆశ్రమ పాఠశాలలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న మండలస్థాయి పాఠశాలల క్రీడా పోటీలు బుధవారం ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి ఎస్సై రాజారాం, డాక్టర్ రాఘవులు ముఖ్యఅతిథులుగా హాజరై క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ శ్రీనివాసరావు, హెచ్ఎం ధర్మ, క్రీడా కార్యదర్శి సీహెచ్.కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

కారేపల్లి ఎంపీవో బదిలీ

కారేపల్లి, సెప్టెంబర్ 25 : కారేపల్లి మండల పంచాయతీ అధికారి(ఎంపీవో) పర్వీన్ కౌసర్ బదిలీ చింతకానికి బదిలీ అయ్యారు. పెనుబల్లి ఎంపీవో ఉపేందర్ ఇక్కడికి రానున్నారు. బదిలీ అయిన పర్వీన్‌కు బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో రమేశ్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

‘రుణమాఫీపై స్పష్టమైన ప్రకటన చేయాలి’

కారేపల్లి, సెప్టెంబర్ 25 : రుణమాఫీ పథకంపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర డిమాండ్ చేశారు. గాంధీనగర్ శాఖ మహాసభ కేసగాని రాంమ్మూర్తి అధ్యక్ష తన బుధవారం జరిగింది. సభ ప్రారంభం సందర్భంగా పార్టీ పతాకాన్ని ఎగురవేసి అమరులకు నివాళులర్పించారు. అనంతరం శాఖ కార్యదర్శిగా ఈసం వెంకటేశ్వర్లును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నాయకులు వజ్జా రామారావు, పాయం లింగమూర్తి, ఈసం

కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

వెంకటేశ్వర్లు, కేసగాని ఉపేందర్, ఈసం లక్ష్మీ, గలిగ వసంత, దశరథ్ పాల్గొన్నారు.

కరాటేలో విద్యార్థులకు పతకాలు

వైరాటౌన్, సెప్టెంబర్ 25 : హైదరాబాద్‌లోని యూసఫ్‌గూడలో ఈ నెల 22న జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో టిఎల్ పేట గుడ్‌న్యూస్ హైస్కూల్ విద్యార్థులు పాల్గొని పతకాలు సాధించారు. బి.హారిక, వి.శశివర్ధన్, ఎల్.పరిణిత, జి.ప్రసన్నకుమార్, షేక్ సతియా, జి.హర్షిత ప్రథమ బహుమతి సాధించి సినీ నటుడు సుమన్ చేతుల మీదుగా మెడల్స్, ప్రశంసా పత్రాలు అందుకున్నారు. వారితోపాటు కరాటే మాస్టర్ శ్రీకాంత్‌ను ప్రిన్సిపాల్ సిస్టర్ మేరిట, ఉపాధ్యాయులు అభినందించారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

వైరాటౌన్, సెప్టెంబర్ 25 : సికింద్రాబాద్‌లోని హరిహర భవన్‌లో ఈ నెల 27న నిర్వహించనున్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం 6వ వార్షికోత్సవ సభ పోస్టర్లను ఏన్కూరులో బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు పాల్గొని విజయవంతం చేయాలని ఫోరం నాయకులు కోరారు. కార్యక్రమంలో ఏన్కూరు మండల ఉద్యమకారులు గిద్దగిరి సత్యనారాయణ, కొప్పూరు నాగేశ్వరరావు, వరదబోయిన బాబు, నిజాం దేవదాస్, కొండ సాంబయ్య, ఇటికల రాజు, కొండ వెంకటేశ్వరరావు, ఎల్.నర్సింహారావు, మోహన్ పాల్గొన్నారు.

‘పేదలకు వర్తించే పథకాలకు ప్రాధాన్యమివ్వాలి’

వైరాటౌన్, సెప్టెంబర్ 25 : ఆరు గ్యారెంటీల్లో పేదలకు వర్తించే పథకాల అమలుకు ప్రాధాన్యత ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బొంతు రాంబాబు అన్నారు. రెబ్బవరం గ్రామంలో బుధవారం జరిగిన సీపీఎం గ్రామ మహాసభల ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేస్తామన్నారు.

వాలీబాల్ పోటీలకు ఎంపిక

వైరాటౌన్, సెప్టెంబర్ 25 : వైరా జోనల్(నాలుగు మండలాలు) స్థాయి క్రీడా పోటీల్లో మధు విద్యాలయం విద్యార్థి రామచరణ్ ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం తెలిపారు.

‘నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి’

వైరాటౌన్, సెప్టెంబర్ 25 : ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు, వైరా నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని నిరుపేదలు శాంతినగర్ ఎన్నెస్పీ సాగర్ కాల్వ స్థలాన్ని ఆక్రమించుకున్న ప్రాంతాన్ని బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్లు లేని పేదలకు ఆ భూముల్లో పట్టాలు ఇప్పించాలని కోరారు.

ఘనంగా పోషణ మాసోత్సవం

ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 25 : పోషణ మాసోత్సవ వేడుకలు బుధవారం ఖమ్మంరూరల్ మండలంలో ఘనంగా జరిగాయి. మద్దులపల్లి గ్రామంలో జరిగిన ఈ వేడుకలకు ఐసీడీఎస్ రూరల్ ప్రాజెక్టు సీడీపీవో కమలప్రియ, ఎంపీవో రాజారావు హాజరయ్యారు. గర్భిణులకు అంగన్‌వాడీ టీచర్లు సామూహిక సీమంతాలు నిర్వహించారు. పర్యవేక్షకులు శశి, షాకీరాబేగం, అంగన్‌వాడీ టీచర్లు జ్యోతి, విజయలక్ష్మి, సరిత, శ్రీలత, షకీనా, ధనలక్ష్మి, మణి పాల్గొన్నారు.

ఆధారాలతో కూడిన దర్యాప్తు అవసరం

పోలీస్ డ్యూటీ మీట్‌లో సీపీ సునీల్‌దత్

మాట్లాడుతున్న సీపీ సునీల్‌దత్

మామిళ్లగూడెం, సెప్టెంబర్ 25 : బాధితులకు పూర్తిస్థాయిలో న్యాయం జరగాలంటే సరైన ఆధారాలు సమర్పించడం తోపాటు నేర దర్యాప్తు చాలా కీలకమని పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ అన్నారు. జిల్లా స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ కార్యక్రమాన్ని పోలీస్ శిక్షణ కేంద్రంలో సీపీ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కంప్యూటర్, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్స్, హ్యాండ్లింగ్, లిఫ్టింగ్, ప్యాకింగ్ విభాగంలో బాంబు డిస్పోజల్స్ స్క్వాడ్, పోలీస్ జాగిలా విభాగంలో ట్రాకింగ్, ఎక్స్‌ప్లోజివ్ విభాగాల్లో పోటీలు, ఫొటో, వీడియోగ్రఫీ అంశాలపై అవగాహన కల్పించారు. అడిషనల్ డీసీపీ అడ్మిన్ నరేశ్‌కుమార్, ఏసీపీలు రవి, సాంబరాజు, నర్సయ్యతోపాటు జిల్లా నుంచి 40 మంది పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

జిల్లాకు 15 మంది ఎస్ఐల కేటాయింపు

ఖమ్మం పోలీస్ కమిషనరేట్‌కు 15 మంది ఎస్ఐలను కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వారిలో బుధవారం ఐదుగురు సబ్ ఇన్‌స్పెక్టర్లు(సివిల్) సీపీ సునీల్‌దత్‌కు రిపోర్టు చేశారు. మిగతా 10 మంది ఇతర విభాగాల శిక్షణలో ఉన్నారు. రిపోర్టు చేసిన ట్రైనీ ఎస్ఐలకు సీపీ శుభాకాంక్షలు తెలిపారు.

పనులు నాణ్యతతో చేపట్టాలి

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

శంకుస్థాపన చేస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం, సెప్టెంబర్ 25 : మనం చేపట్టిన అభివృద్ధి పనులు భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా, నాణ్యతతో చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 16వ డివిజన్ శ్రీరాంనగర్ రోడ్ నంబర్ 13లో రూ.50 లక్షల వ్యయంతో చేపట్టిన స్మార్ట్ వాటర్ డ్రెయిన్ నిర్మాణ పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ డ్రైనేజీ నిర్మించడం వల్ల భవిష్యత్‌లో ఇక్కడ నీరు నిల్వ ఉండే పరిస్థితి రావొద్దన్నారు. పట్టణంలో గ్రీనరీ పెంచేందుకు విద్యుత్ తీగలకు దూరంగా మొక్కలు నాటాలని మంత్రి సూచించారు. కార్యక్రమంలో ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ, స్థానిక కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కమిషనర్ సంపత్, పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సీహెచ్ స్వామి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ నూతన అధ్యక్షుడిగా ‘సైదులు’

కనకం సైదులు

ఖమ్మంలో సమావేశమైన మూడు యూనియన్‌ల జర్నలిస్టుల సంఘాల నేతలు

ఖమ్మం సిటీ, సెప్టెంబర్ 25: జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కోసం జర్నలిస్టుల యూనియన్ సంఘాలు ఏకమయ్యాయి. జిల్లాకు చెందిన మూడు జర్నలిస్టుల యూనియన్ పెద్దలు ఏకతాటిపైకి వచ్చారు. జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు దక్కాలనే అంశంపై మూడు యూనియన్ నేతలు ఏకగ్రీవ తీర్మానం చేసుకున్నారు. ఇందు కోసం ఐక్యంగా హౌసింగ్ కమిటీని ప్రక్షాళన చేసి నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. హౌసింగ్ కమిటీ నూతన అధ్యక్షుడిగా కనకం సైదులుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఖమ్మంలో బుధవారం జరిగిన సమావేశంలో టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్), టీయూడబ్ల్యూజే (ఐజేయూ), టీడబ్ల్యూజేఎఫ్ నేతలు సమావేశమై పలు తీర్మానాలను ఆమోదించారు. 320 మంది జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు దక్కాలన్నదే తమ ఏకైక లక్ష్యమని స్పష్టం చేశారు. హౌసింగ్ సొసైటీ నూతన అధ్యక్షుడిగా కనకం సైదులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శి, కోశాధికారితో పాటు మరికొంతమందిని సభ్యులుగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడు బొల్లం శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మూడు యూనియన్ల నాయకులు పాల్గొన్నారు.

వరద బాధితుల ఆందోళన

మధిర, సెప్టెంబర్ 25 : ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలతో నష్టపోయిన వారికి అన్యాయం జరిగిందని ఆరోపిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో బాధితులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకుడు శీలం నరసింహారావు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా వరద బాధితులకు సహాయం అందించక పోగా.. పరిశీలనకు వెళ్లిన అధికారులు ఉద్దేశపూర్వకంగా కొందరి నాయకులకు లబ్ధి చేకూర్చారని ఆరోపించారు. దీంతో పేదలకు అన్యాయం జరిగిందన్నారు. తప్పుడు లబ్ధిదారులను ఎంపిక చేసిన సిబ్బందిపై విచారణ జరిపి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి మంద సైదులు, మద్దాల ప్రభాకర్, తేలపోలు రాధాకృష్ణ, పల్లెకంటి విల్సన్, శ్రీనివాసరావు, కొండయ్య, సుధాకర్, శివ తదితరులు పాల్గొన్నారు.

పైవేటు భవనానికి సర్కారీ సోకులు!

పీఆర్సీ అమలు చేయండి

- ‘ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు’లను రెగ్యులర్ చేయాలి
- టీఎన్‌జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ విజ్ఞప్తి

వేములవాడ, సెప్టెంబర్ 25: దేవాదాయశాఖ ఉద్యోగులకు ఇప్పటికే నాలుగు పీఆర్సీలు పెండింగ్‌లో ఉన్నాయని, కనీసం మూడింటిని ఈ పండుగలోగా విడుదల చేయాలని, ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని, 261 జీవోను సవరించి ఉద్యోగులందరినీ ఒకే గొడుగు కిందికి తీసుకువచ్చి న్యాయం చేయాలని టీఎన్‌జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ పేర్కొన్నారు. బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని హోటల్ ఎస్ఆర్ఆర్ గ్రాండ్‌లో రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాల ఉద్యోగుల జేఏసీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ. దేవాదాయ శాఖలో 1975 నాటి క్యాడర్ స్ట్రెంత్‌నే ఇప్పటికీ అమలు చేస్తున్నారని తెలిపారు. ఆలయాల్లో భక్తుల రద్దీ, సౌకర్యాలను దృష్టిలో పెట్టుకొని ఐదేండ్లకోసారి క్యాడర్ స్ట్రెంత్‌ను రివైజ్ చేయాలని సూచించారు. ఇటీవల జరిగిన బదిలీల్లో పారదర్శకత లోపించిందని ఆరోపించారు. 317 జీవో తీసుకొచ్చి జోనల్ వ్యవస్థలో బదిలీచేసి ఇబ్బందులకు గురిచేశారని పేర్కొన్నారు. ఉద్యోగుల సమస్యలపై త్వరలోనే సీఎం రేవంత్‌రెడ్డిని కలుస్తామని చెప్పారు.

రైతులకు కంగన క్షమాపణ

రైతు చట్టాలపై వ్యాఖ్యలు వెనక్కి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25: తన దురుసు వ్యాఖ్యలతో నోరు పారేసుకున్న నటి, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ రైతులకు క్షమాపణ చెప్పారు. 2021లో కేంద్రం రద్దు చేసిన మూడు రైతు చట్టాలను తిరిగి తేవాలంటూ ఆమె ఇటీవల వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. వివాదాస్పద రైతు చట్టాలపై తాను చేసిన వ్యాఖ్యలు చాలామందిని అసంతృప్తి, బాధకు గురి చేశాయని, దీనికి తనను క్షమించాలని ఆమె కోరారు. ‘కొద్ది రోజుల క్రితం రైతు చట్టాలపై మీడియా నన్ను కొన్ని ప్రశ్నలు వేసింది. గతంలో రద్దు చేసిన మూడు రైతు చట్టాలను తిరిగి తేవాలని నేను ప్రధాని మోదీని కోరుతానని చెప్పా. అయితే నేను చేసిన ఈ ప్రకటన చాలామందిని బాధించింది. నా ప్రకటన వెనక్కి తీసుకుంటూ క్షమాపణలు చెబుతున్నా. నేనొక బీజేపీ కార్యకర్తను. నేను చేసే ప్రకటనలు పార్టీ అభిప్రాయాన్ని ప్రతిబింబించేవిగా ఉండాలి తప్ప, వ్యక్తిగతంగా ఉండకూడదు’ అని ఆమె ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. కాగా, కంగనా చేసిన వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతమని, వాటికి పార్టీతో సంబంధం లేదని బీజేపీ అధికార ప్రతినిధి గౌరవ్ భాటియా అంతకుముందు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఫోర్త్ సిటీ.. ‘ఫ్యూచర్’ ట్రేడింగ్!

ప్రత్యేక కథనం - 8

- శంషాబాద్ డబ్ల్యూటీసీ భవనంలో ఏఐ ఫెసిలిటీ సెంటర్
- అసంపూర్తి నిర్మాణంలో తాత్కాలిక కేంద్రం
- ట్రై సిటీల్లో అందుబాటులో సర్కారీ భవనాలు
- కపిల్ గ్రూపుతో ఐటీశాఖ ఒప్పందంపై ఆరోపణలు

హైదరాబాద్ సిటీబ్యూరో, సెప్టెంబర్ 25 (నమస్తే తెలంగాణ): ఏఐ సిటీ ఫెసిలిటీ సెంటర్.. ఫోర్త్ అలియాస్ ఫ్యూచర్ సిటీలో 200 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న ఏఐ సిటీ నిర్మాణ కార్యకలాపాలను పర్యవేక్షించేందుకు ఏర్పాటు చేస్తున్న సెంటర్. అంటే తాత్కాలిక కేంద్రమన్న మాట. ప్రభుత్వ పరంగా టీ-హబ్, టీ-వర్క్స్, ట్రిపుల్ ఐటీ.. ఇలా చెప్పుకుంటూ పోతే లక్షల చదరపు అడుగుల్లో విశాలమైన , అద్భుతమైన భవనాలు అందుబాటులో ఉండగా అసంపూర్తి అద్దె భవనంలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎప్పుడు పూర్తవుతుందో తెలియని ఈ భవనంలో ఏఐ సిటీ ఫెసిలిటీ సెంటర్‌ను ఎందుకు ఏర్పాటు చేస్తున్నారనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగిలిపోయింది. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీకి రానున్న రోజుల్లో ఎంతో ప్రాధాన్యం ఉండనుందని కేసీఆర్ ప్రభుత్వం ఆదిలోనే గుర్తించింది. అందుకే హైదరాబాద్ వేదికగా ఏఐ గ్లోబల్ సమ్మిట్-2024 నిర్వహించేందుకు గతంలోనే చొరవ తీసుకుంది. కొన్నిరోజుల కిందట అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఏఐ ప్రాధాన్యత దృష్ట్యా ‘ఏఐ గ్లోబల్ సమ్మిట్-2024’ను నిర్వహించింది. ఈ క్రమంలోనే ఏఐ సిటీని ఏర్పాటు చేసేందుకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్ణయించింది. అయితే, సిటీ నిర్మాణం పూర్తయ్యే వరకు కార్యకలాపాలు, పురోగతి, ఇతరత్రా వ్యవహారాలన్నింటినీ పర్యవేక్షించేందుకు ఒక కేంద్రం కావాలి. అదే ఏఐ సిటీ ఫెసిలిటీ సెంటర్. దీనిని ఏర్పాటు చేస్తున్నట్టు సమ్మిట్ వేదికగానే రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు ప్రకటించారు. కాకపోతే ఆ కేంద్రాన్ని శంషాబాద్‌లోని ప్రపంచ వాణిజ్య కేంద్రం (వరల్డ్ ట్రేడ్ సెంటర్)లోని రెండు లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఇదే అందరినీ విస్మయానికి గురి చేసింది.

ఇంతకీ ఏమిటీ డబ్ల్యూటీసీ?

దేశంలోనే అతిపెద్ద వరల్డ్ ట్రేడ్ సెంటర్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తున్నామంటూ జూన్ 2022 నగరానికి చెందిన కపిల్ గ్రూపు ఆర్భాటంగా ప్రకటించింది. శంషాబాద్ విమానాశ్రయం తూర్పు ముఖం దగ్గర శ్రీశైలం హైవేను అనుకొని 50-60 ఎకరాల్లో 12 అంతస్తులతో కూడిన భవనాన్ని నిర్మిస్తామని చెప్పింది. ఇందుకోసం సుమారు రూ.4 వేల కోట్లను పెట్టుబడిగా పెడుతున్నట్టు ప్రకటించింది. కారణాలు ఏవైనా ఆ ప్రాజెక్టు ఇప్పటివరకు పూర్తి కాలేదు. కేవలం గ్రౌండ్ ఫ్లోర్ సహా మూడు అంతస్తులతో కూడిన రెండు టవర్ల నిర్మాణం మాత్రమే ఇప్పటికీ పురోగతిలో ఉంది. అంటే మూడేండ్ల కిందట మొదలుపెట్టిన ప్రాజెక్టు ఇప్పటికీ పూర్తి కాలేదు. ప్రస్తుతం వేగంగా పనులు కొనసాగించినా ప్రాజెక్టు పూర్తయ్యేందుకు మరో ఏడాది పట్టే అవకాశం ఉంది. ఇలాంటి అసంపూర్తి భవనాల్లో ఏఐ ఫెసిలిటీ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇదే ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

ఒప్పందంలోని షరతులేమిటో?

శంషాబాద్ విమానాశ్రయం తూర్పు వైపు నిర్మిస్తున్న డబ్ల్యూటీసీ శంషాబాద్ ప్రాజెక్టు మొదటి దశ నిర్మాణం వచ్చే ఏడాది అక్టోబర్ నాటికి పూర్తవుతుందని కంపెనీ చెప్తున్నది. అలాంటప్పుడు ఏడాది తర్వాత పూర్తయ్యే భవనంలో ఏఐ సిటీ ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం గమనార్హం. ఆ మేరకు ఒప్పందం కూడా పూర్తయినట్టు తెలుస్తున్నది. అయితే, ఆ ఒప్పందంలో ఏముందనేది మాత్రం బయటికి రావడం లేదు. ఏడాదికి గాని పూర్తికాని భవనంలో తాత్కాలిక సెంటర్ ఏర్పాటు చేయాలనుకోవడం ఒక ఎత్తయితే, ఈ ఏడాది కాలంలో ప్రభుత్వం తరపున సదరు గ్రూపునకు ప్రభుత్వం కల్పించే ప్రయోజనాలు ఏమిటన్నవి తెలియరాలేదు. భవనం పూర్తయ్యాక సెంటర్ ఏర్పాటు చేస్తారా? లేదంటే భవనం పూర్తికి ప్రభుత్వ పరంగా ఆర్థికంగా చేయూత అందిస్తారా? అసలు ఆ భవనాన్ని ఎంచుకోవడానికి కారణం ఏమిటి? ఇలా అనేక సందేహాలు అందరి మెదళ్లను తొలుస్తున్నాయి. ఇందుకు సంబంధించి అన్ని వివరాలను పబ్లిక్ డొమైన్‌లో ఉంచాలని నిపుణులు డిమాండ్ చేస్తున్నారు.

ఈ భూమాయకు సంబంధించిన వివరాలు మీ దగ్గర ఉంటే మాకు వాట్సాప్ చేయండి
91827 77711

టీ హబ్ కేంద్రంగా 60కి పైగా ఏఐ స్టార్టప్‌లు

కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన టీ-హబ్ అంతర్జాతీయస్థాయిలో టెక్నాలజీ స్టార్టప్‌లకు కేంద్రంగా మారింది. ఐటీ కారిడార్‌లో అత్యంత విశాలమైన ప్రాంగణంలో ఉన్న టీ-హబ్‌లో రకరకాల టెక్నాలజీ స్టార్టప్‌లు ఉన్నాయి. ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్)కి సంబంధించిన టెక్నాలజీ స్టార్టప్‌లే 60కి పైగా ఉన్నాయి. ఇక్కడే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఏఐ స్టార్టప్‌లను ప్రోత్సహించేలా ప్రత్యేకంగా వ్యవస్థలు ఏర్పాటయ్యాయి. స్టార్టప్‌లకు, ఐటీ కంపెనీలకు ఎంతో అనుకూలంగా ఉండే ఏఐ ఫెసిలిటీ సెంటర్‌ను ఇక్కడ ఏర్పాటు చేస్తే ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఐటీ శాఖకే చెందిన భవనం కావడంతో పైసా ఖర్చు లేకుండా ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటవుతుంది. టీ-వర్క్స్, ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలో అనేక భవనాలు ఉన్నాయి. సర్కారు మనసు పెడితే రెండు లక్షల చదరపు అడుగులు సులువైన ప్రక్రియ. కానీ వీటిని కాదని ప్రైవేటు సంస్థకు చెందిన భవనంలోనే ఏర్పాటు చేయడం వెనక మర్మమేమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఏఐ సిటీ 200 ఎకరాల్లో ఏర్పాటు కానుంది. ప్రస్తుతం నిర్మాణ రంగంలోని పరిజ్ఞానం, వనరుల దృష్ట్యా రెండు లక్షల చదరపు అడుగుల్లో ఒక భవనాన్ని నిర్మించడమనేది అత్యంత సులువైన ప్రక్రియ. ఈ క్రమంలో అక్కడే ఒక తాత్కాలిక భవనాన్ని నిర్మించుకునే వెసులుబాటు కూడా ఉంది. ఏఐ సిటీ పూర్తయిన తర్వాత ఈ ఫెసిలిటీ సెంటర్‌ను ఏర్పాటు చేసిన భవనాన్ని కూడా వినియోగించుకోవచ్చు. అయినప్పటికీ అసంపూర్తి, ప్రైవేటు భవనాన్ని ఎంచుకోవడం వెనక అసలు ఉద్దేశం వేరే ఉందన్న చర్చ జరుగుతున్నది.

స్క్వేల్ ఫార్మేషన్‌తోనే కూలిన చెట్లు

- పునరుద్ధరణ జరగాలంటే వందేండ్లు
- నిర్ధారణకు వచ్చిన అటవీ శాస్త్రవేత్తలు
- విపత్తును పసికట్టిన వన్యప్రాణులు

ములుగ